# గ్రీన్‌ఫీల్డ్ హైవే వద్దే.. వద్దు

## జాతీయ రహదారిపై రైతుల ధర్నా

### ఓ రైతు ఆత్మహత్యాయత్నం


ఊరుగొండ వద్ద రోడ్డుపై ధర్నా చేస్తున్న రైతులు

దామెర, ఏప్రిల్ 25 : విజయవాడ-నాగ్‌పూర్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ గురువారం రైతులు ధర్నాకు దిగారు. మొగుళ్లపల్లి, గట్లకానిపర్తి, రంగాపురం, సీతారాంపురం, దుర్గంపేట, వెల్లంపల్లి, పులుకుర్తి, ఊరుగొండ గ్రామాలకు చెందిన రైతులు ఊరుగొండ-పసరగొండ క్రాస్ వద్ద కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ధర్నాకు దిగారు. దీంతో జాతీయ రహదారిపై ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని రైతులను రోడ్డు పక్కకు తప్పించేందుకు యత్నించగా పోలీసులు, రైతులకు వాగ్వాదం జరిగింది. కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ క్రమంలో పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన లక్కం వేణు (45) పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. గమనించిన పోలీసులు వేణును చికిత్స కోసం దవాఖానకు తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల



హనుమకొండ, ఏప్రిల్ 25 : భారత ఎన్నికల సంఘం నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్‌ను గురువారం విడుదల చేసింది. షెడ్యూల్‌ను మే నెల 2వ తేదీన విడుదల చేయనున్నారు. నామినేషన్లకు చివరి తేదీ మే 9న, నామినేషన్ల పరిశీలన మే 10న, నామినేషన్ల విత్‌డ్రా చేసుకునేందుకు చివరి గడువు 13న, మే 27వ తేదీ ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూన్ 5న ఓట్లను లెక్కిస్తారు. జూన్ 8వ తేదీ వరకు లెక్కింపు ప్రక్రియ పూర్తవుతుంది.


బస్సు నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులకు అభివాదం చేస్తున్న కేసీఆర్, ఎర్రబెల్లి

# కేసీఆర్‌కు ఘనస్వాగతం

**బస్సులో దేవరుప్పుల మీదుగా భువనగిరి రోడ్ షోకు వెళ్లిన బీఆర్‌ఎస్ అధినేత**

**అభిమాన నాయకుడి కోసం భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు**

**బస్సుపై పూలవర్షం కురిపించిన నాయకులు, కార్యకర్తలు**

**మాజీ మంత్రి ఎర్రబెల్లిని బస్సెక్కమని సైగ చేసిన కేసీఆర్**

దేవరుప్పుల, ఏప్రిల్ 25: జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రానికి గురువారం వచ్చిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు స్థానిక పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. వందలాది మంది తమ అభిమాన నాయకుడి కోసం గంటల కొద్దీ ఎదురు చూసి బస్సు రాగానే పూల వర్షం కురిపించారు. యాదాద్రి భువనగిరిలో రోడ్‌షోకు దేవరుప్పుల మీదుగా బస్సులో కేసీఆర్ వెళ్తున్నారనే సమాచారంతో మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు వందలాది నాయకులు, కార్యకర్తలు చేరుకొని కేసీఆర్‌కు భారీ స్వాగతం పలికారు. బస్సుకు అడ్డుపడి కేసీఆర్‌ను చూసేందుకు ఎగబడ్డారు. మహిళా కార్యకర్తలు ఆయనపై పూల వర్షం కురిపించారు. బసు అద్దం వద్దకు పోయి చేయి ఊపుతూ అభివాదం చేశారు. దీంతో కేసీఆర్ అద్దానికి చేయి ఆనించి కరచాలనం చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లిని గమనించిన కేసీఆర్ నవ్వుతూ బస్సెక్కాలని సైగ చేశారు. దీంతో బస్సెక్కిన ఎర్రబెల్లి కేసీఆర్ పక్కన కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. గంట వ్యవధిలో ఇంత మంది రావడంపై ఎర్రబెల్లిని కేసీఆర్ అభినందించినట్లు తెలిసింది. 10 నిమిషాల పాటు ఆగిన కేసీఆర్ బస్సు కదలడంతో రోడ్డు క్లియర్ అయింది.


దేవరుప్పులలో బస్సులో నుంచి అభివాదం చేస్తున్న కేసీఆర్


దేవరుప్పులలో కేసీఆర్‌ను చూడడానికి వచ్చిన బీఆర్‌ఎస్ శ్రేణులు

### వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తా : బీఆర్‌ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్

మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే తనను గెలిపించాలి. వరంగల్ పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తా. రుణమాఫీ అశతో కాంగ్రెస్‌కు ఓట్లు వేసిన రైతులు ఇప్పుడు నష్టపోయామని బాధపడుతున్నారు. ఒకవైపు పంటలు పండక మరోవైపు పండించిన ధాన్యానికి మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోయిన రైతులు ఇప్పుడు కేసీఆర్‌కు వైపు చూస్తున్నారు.

### కడియంకు ఓటుతో బుద్ధి చెప్పాలి: తాటికొండ రాజయ్య

కారు గుర్తుపై గెలిచి తెలంగాణకు, కేసీఆర్‌కు ద్రోహం చేసిన కడియం శ్రీహరి కుటుంబానికి ఓటుతో బుద్ధి చెప్పడానికి వరంగల్ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఉపముఖ్యమంత్రి, ఎంపీ, రెండు సార్లు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా చేసిన కేసీఆర్‌కు ద్రోహం చేసి తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టి అన్నం పెట్టిన కాడనే సున్నం పెట్టిన శ్రీహరి దళితుడు కాదు దరిద్రుడు. నాడు ఎన్‌టీఆర్‌కు నేడు కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచాడు. కడియంకు సిగ్గుంటే కారు గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. ఎన్నికల్లో కడియం కావ్యను చిత్తుగా ఓడించాలి.


తొర్రూరులో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, పక్కన బీఆర్‌ఎస్ వరంగల్ లోక్‌సభ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్, చిత్రంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు రాజయ్య, శంకర్‌నాయక్

# నాడు ఓటుకు నోటు..

# 6 నేడు ఓటుకు ఒట్టు

**దేవుళ్లపై ఒట్లు పెడుతూ రైతులను మభ్యపెడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి**

**రాజీనామా లేఖతో నేడు అమరవీరుల స్తూపం వద్దకు వస్తున్నా..**

**హామీలు అమలు చేసే దమ్ముంటే రేవంత్‌రెడ్డి రావాలి**

**ప్రజల కోసం పదవీ త్యాగానికి సిద్ధం**

**ఆరు గ్యారెంటీలు పొందిన వారు ఆ పార్టీకి ఓటు వేయండి**

**లేదంటే బీఆర్‌ఎస్‌కు ఓటు వేయండి..పెట్టుబడిదారుల పార్టీ బీజేపీని నమ్మొద్దు**

**తొర్రూరు బీఆర్‌ఎస్ ప్రచార సభలో మాజీ మంత్రి హరీశ్‌రావు**


**సభకు వేలాది మంది రావడంతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో జోష్**

### హామీల అమలులో కాంగ్రెస్ విఫలం: ఎమ్మెల్సీ సిరికొండ

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని పోగొట్టుకున్నందుకు, పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్‌రావును ఓడించినందుకు ప్రజలు ఎంతో బాధపడుతున్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్‌కు భారీ మెజార్టీ అందించేందుకు పాలకుర్తి ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. కాగా, సభకు వేలాది మంది తరలిరావడంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. సమావేశంలో తొర్రూరు జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా తొర్రూరు, రాయపర్తి, పెద్దవంగర, కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పుల మండలాల పార్టీ ప్రజాప్రతినిధులు, మండల పార్టీల అధ్యక్షులు, ముఖ్య నాయకులు డాక్టర్‌సోమేశ్వర్‌రా వు, కిశోర్‌రెడ్డి, సీతారాములు, అంజయ్య, గాంధీనాయక్, సుధీర్‌రెడ్డి, ఐలయ్య, రామచంద్రయ్యశర్మ, జ్యోతి ర్మయి సుధీర్, అనిమిరెడ్డి, రంగు కుమార్, సత్తెమ్మ, సుందర్‌రాంరెడ్డి, బస్వ మల్లేశం, నవీన్, శ్రీనివాస్, నాగిరెడ్డి, రాంబాబు, యాకాంతం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన పార్టీ శ్రేణులు

తొర్రూరు, ఏప్రిల్ 25 : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల చేతిలో చావుదెబ్బ తప్పదని గుర్తించి సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీపై దేవుళ్ల మీద ఒట్లు వేస్తూ మళ్లీ ఓట్లు దండుకోవాలని చూస్తున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, నాలుగున్నర నెలలు గడిచినా ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. బీఆర్‌ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మారపెల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు డివిజన్ కేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్లపై ఒట్లు పెడుతూ రైతులను మభ్యపెట్టాలని చేస్తున్న ప్రయత్నాలను ప్రశ్నిస్తూ, ఆ తేదీ నాటికి రుణమాఫీతోపాటు ఆరు గ్యారెంటీలు అమలు చేయకుంటే రాజీనామా చేస్తావా.. అని రేవంత్‌రెడ్డిని ప్రశ్నిస్తే ఇప్పటివరకు స్పష్టమైన సమాధానం రాలేదన్నారు. తాను ప్రకటించినట్లు శుక్రవారం ఉదయం 10 గంటలకు తన రాజీనామా లేఖతో గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్దకు వెళ్తున్నానని, నువ్వు హామీలను అమలు చేస్తానని నమ్మకం ఉంటే నీ రాజీనామా లేఖను తీసుకొని రావాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు. నువ్వు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేస్తే ఐదేళ్ల పాటు తనకు ఎమ్మెల్యే పదవి లేకున్నా పర్వాలేదని, తెలంగాణ ప్రజల కళ్లల్లో ఆనందం చూసేందుకు పదవీ త్యాగానికి సిద్ధమన్నారు. దేవుళ్లపై ఒట్లు పెట్టడం కాదు.. ధైర్యం ఉంటే అమరవీరుల సాక్షిగా ప్రమాణం చేద్దాం రా అంటూ రేవంత్‌రెడ్డికి సవాల్ చేశారు.


సభలో డ్యాన్స్ చేస్తున్న పార్టీ కార్యకర్తలు

### మరోసారి ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరు..

ఎన్నికల్లో ఇచ్చిన హామీల ద్వారా లబ్ధి పొందితే కాంగ్రెస్‌కు ఓటు వేయండి.. లేదంటే రేవంత్‌రెడ్డి మోసాన్ని గుర్తించి బీఆర్‌ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మళ్లీ మోసపోయి కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఆరు గ్యారెంటీలకు పంగనామం పెడుతుందని, అదే బీఆర్‌ఎస్ గెలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేసి మెడలు వంచి ప్రజలకు న్యాయం చేయిస్తామని తెలిపారు. ఎక్కడైనా రూ.2500 మద్దతు ధరకు క్వింటాలు వడ్లు కొన్నారా., ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారం ఇచ్చారా.., రైతు భరోసా పేరుతో ఎకరాకు రూ.15వేల పెట్టుబడి సాయం వేశారా.., పింఛన్లు నెలకు రూ.4వేలు వచ్చాయా అంటూ హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇవి పొందిన వాళ్లు కాంగ్రెస్‌కు ఓటు వేయండి.. తీసుకోలేదంటే బీఆర్‌ఎస్‌కు ఓటే వేయండి అని పిలుపునిచ్చారు. నాడు తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిరపర్చాలని ఓటుకు నోటుతో.., నేడు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని వాడుకుంటూ ఓటుకు ఒట్టుతో రేవంత్‌రెడ్డి మోసం చేసేందుకు సిద్ధమయ్యారని ఎద్దేవా చేశారు. పోరాటాల ఖిల్లా వరంగల్ గడ్డ అని, ప్రజలు మరోసారి రేవంత్‌రెడ్డి మాటలతో మోసపోయేందుకు సిద్ధంగా లేరని, ఓటు అనే గడ్డపారతో కాంగ్రెస్‌ను పెకిలిస్తారని హెచ్చరించారు. మాదిగలను కాంగ్రెస్, బీజేపీలు మోసం చేశాయని, మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయన్నారు. మాదిగలకు రెండు, మాలలకు ఒకటి టికెట్ బీఆర్‌ఎస్ ఇచ్చిందని గుర్తు చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడంతోపాటు పాలు, పెరుగు, నిత్యావసర వస్తువులను కూడా జీఎస్టీ పరిధిలోకి తెచ్చి అదానీ, అంబానీలకు దోచి పెడుతూ పేద ప్రజలకు అన్యాయం చేశారని విమర్శించారు. ఆటో డ్రైవర్లకు ప్రతి నెలా రూ.15వేలు భృతిని ప్రభుత్వం ఇచ్చేలా వారి పక్షాన పోరాడుతామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నర నెలలు గడుస్తున్నా, మహాలక్ష్మీ పథకం అమలు చేయకుండా, పింఛన్ల మొత్తాన్ని పెంచకుండా, మహిళలకు రూ.10వేల వరకు, వృద్ధులు, వితంతువులు, పింఛన్‌దారులకు రూ.10వేల వరకు బకాయి పడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీయాలన్నారు. కడియం శ్రీహరికి ఏం తక్కువ చేశారని పట్టపగలు కేసీఆర్‌ను మోసం చేసి పార్టీకి ద్రోహం చేశారని, కడియం లాంటి వాళ్లు జీవితంలో ఇలాంటి తప్పు చేయకుండా బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

### కాంగ్రెస్ అహంకారాన్ని దించాలి

**మాజీ మంత్రి దయాకర్‌రావు**

నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో ముఠా రాజకీయాలు, తిట్లు, ఓట్లు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని, తాగునీరు రాక, సాగు నీరు లేక రైతులు ఇబ్బంది పడుతుంటే పట్టింపు లేకుండా వ్యవహరిస్తోందని, కాంగ్రెస్ అహంకారాన్ని దించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మరిచి తిరిగి ఓట్లు అడిగేందుకు ప్రజల మధ్యకు వస్తున్నారని, కాంగ్రెస్ పాలనలో బస్సు మినహా అంతా తుస్సే అని ఎద్దేవా చేశారు. పార్టీ మారాలని తనపై ఒత్తిడి తెచ్చి ట్యాపింగ్ లాంటి కేసుల్లో ఇరికించాలని ప్రయత్నాలు చేసి విఫలమవుతున్నారని, ఎవరికీ భయపడేది లేదని ప్రకటించారు. మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేస్తారా.. అన్న సందేహం ప్రజల్లోకి వచ్చేసిందని, ఈ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను ప్రజలు ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారనే నివేదికలు రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ప్రజలను మభ్యపెట్టాలని హామీల అమలుకు దేవుళ్లపై ప్రమాణాలు చేస్తున్నాడని అన్నారు. ప్రజలు మోసపోతారు అని రేవంత్‌రెడ్డి బహిరంగంగా ఒక చానల్ ఇంటర్వ్యూలో చెప్పారు. కానీ, ప్రజలు ప్రతిసారి అలా మోసపోరు.. రేవంత్ రెడ్డి అది గుర్తు పెట్టుకోండి. కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, బీఆర్‌ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో వరంగల్ బీఆర్‌ఎస్ పార్లమెంట్ అబ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీలు సత్యవతిరాథోడ్, బస్వరాజ్ సారయ్య, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, బానోత్ శంకర్‌నాయక్, నన్నపునేని నరేందర్, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు మెట్టు శ్రీనివాస్‌తోపాటు రాష్ట్ర, జిల్లా, పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం

## వరంగల్‌లో 58, మహబూబాబాద్‌లో 48 మంది అభ్యర్థులు


వరంగల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ తరపున నామినేషన్ వేస్తున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పార్టీ నేతలు కే వాసుదేవరెడ్డి, మర్రి యాదవరెడ్డి, సుందర్‌రాజు యాదవ్

వరంగల్/మహబూబాబాద్, ఏప్రిల్ 25(నమస్తేతెలంగాణ): పార్లమెంటు ఎన్నికలకు నామినేషన్ల పర్వం ముగిసింది. వరంగల్ లోక్‌సభకు 58 మంది అభ్యర్థులు 89 సెట్లు, మహబూబాబాద్‌కు 48 మంది అభ్యర్థులు 60 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. వరంగల్‌లో చివరి రోజు గురువారం బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ తరపున ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ నేతలు వాసుదేవరెడ్డి, మర్రి యాదవరెడ్డి, సుందర్‌రాజు యాదవ్ మరో సెట్, బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ మరో సెట్ నామినేషన్ పత్రాలను ఆర్వో ప్రావీణ్యకు అందజేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా సినీ నటుడు బాబుమోహన్, మోత్కుపల్లి ప్రభాకర్, బర్ల బాబు, పోలేపాక రూప, ఎంసీపీఐ(యూ) అభ్యర్థిగా కొత్తపల్లి సావిత్రి, బీఎస్పీ అభ్యర్థిగా పంజా కల్పన, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా పసుల రవి నామినేషన్ వేశారు. మహబూబాబాద్‌లో బీఆర్‌ఎస్ నుంచి మాలోత్ కవిత, బీజేపీ నుంచి సీతారాంనాయక్, తెలంగాణ జాంగీర్ పార్టీ నుంచి వాంకుడోత్ రవికుమార్, సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి కృష్ణవేణి, జాటోత్ జమున, ధర్మసమాజ్ పార్టీ నుంచి రవ్వ భద్రమ్మ, గోండ్వానా గణతంత్ర పార్టీ నుంచి సోయం కన్నారాజు, బీఎస్పీ నుంచి కోనేటి సుజాత, స్వతంత్ర అభ్యర్థులుగా గుగులోత్ శేఖర్, అశోక్, మైపతి అరుణ్, ప్రేమ్‌లాల్, వెంకన్న, లక్ష్మీనారాయణ, చక్రవర్తి, ప్రశాంత్ నామినేషన్ వేశారు.


కూరగాయల వ్యాపారిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కవిత

# బీఆర్‌ఎస్‌తోనే పేదలకు న్యాయం

**లోక్‌సభ అభ్యర్థి మాలోత్ కవిత**

మహబూబాబాద్ రూరల్/దంతాలపల్లి, ఏప్రిల్ 25 : బీఆర్‌ఎస్‌తోనే పేదలకు న్యాయం జరుగు తుందని మహబూబా బాద్ లోక్‌సభ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో వాకర్స్‌తో కలిసి మార్నింగ్ వాకింగ్ చేసి కూరగాయల సెంటర్, పలు కాలనీ ల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి జరిగిందని అన్నారు. హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందన్నారు. పేదల సమస్యలు తీరాలంటే బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ పాల్వా యి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మా ర్నేని వెంకన్న పాల్గొన్నారు.

**ఉపాధి కూలీలతో మమేకం**

దంతాలపల్లి మండలంలోని కుమ్మరికుంట్ల, నిదానపురం, ఆగపేట, తూర్పు తండా, దంతాలపల్లిలో ఉపాధి హామీ కూలీలతో కవిత మమేకమైంది. కుమ్మరికుంట్లలో కూలీలతో కలిసి పని చేసింది. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేణు, నాయకులు పౌలాద్రి మల్లా రెడ్డి, నూకల గౌతమ్‌రెడ్డి, ముత్యం వెంకన్న, వీరబోయిన కిశోర్‌కుమార్, దుబ్బాకుల వెంకన్న, చిల్లా రామకృష్ణ, తండా రాములు, అవిలయ్య, నరేశ్, శ్రీను, వెంకన్న, అనంతరాములు పాల్గొన్నారు.